




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- భూమి **లోపల** (స్మశానంలో) ఉండబోయేది ఒంటరిగానే.,
  భూమి **పైన** (అందరిలో ఉన్నట్టున్నా) ఉండేది ఒంటరిగానే.
  సదా తాను **ఒంటరియే** అని ఉన్న వాడు జ్ఞాని.

- భక్తునికి - **భగవన్నా**మస్మరణ ఆధారశ్రుతి.
  కర్మిష్టికి - **నిష్కామకర్మ** ఆధారశ్రుతి.
  జ్ఞానికి - నేను-నేను (**సర్వగతమైన** నేను - **వ్యక్తిగతమైన** నేను) అన్నదే ఆధారశ్రుతి.

- చేయి అన్నాన్ని ముద్ద చేసి **నోట్లో** పెడుతుంది. నోరు తింటుంది.
  జీర్ణమైన ఆహారం వల్ల తయారైన శక్తి **తిరిగి** 'చేయి'కి అందుతుంది.
  సృష్టికి ఇవ్వడమంటే, **పరోక్షంగా** తనకు తాను ఇచ్చుకోవడమే.

- శివలింగం పైన అభిషేకించిన ద్రవ్యములన్నీ కిందకు **జారి** పోయినట్లు,
  'నేను-నాది' అనుకునే ప్రతిదీ **ఎప్పటికైనా** జారిపోతాయని,
  ఏదీ శాశ్వతం కాదనే సత్యాన్ని గుర్తించడమే "**అభిషేకం**"లోని అంతరార్థం.